పల్స్ పోలియోను విజయవంతం చేయాలి: ఎంపీడీవో

పాల్వంచ రూరల్, ఫిబ్రవరి 24: మార్చి నెల 3న నిర్వహించే పల్స్‌పోలియో కార్యక్రమాన్ని అధికారులందరూ విజయవంతం చేయాలని ఎంపీడీవో విజయభాస్కర్‌రెడ్డి సూచించారు. పల్స్‌పోలియో నిర్వహణ అంశంపై వివిధ శాఖల అధికారులతో స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శనివారం నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. పోలియో నివారణలో ప్రతి ఒక్కరూ భాగం కావాలని సూచించారు. తహసీల్దార్ వివేక్, ఎంపీవో నారాయణ, ఎంపీపీ మడి సరస్వతి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

'విద్యార్థులు భవిష్యత్ లక్ష్యాలను ఏర్పర్చుకోవాలి'

పాల్వంచ రూరల్, ఫిబ్రవరి 24: విద్యార్థులు భవిషత్ లక్ష్యాలను ఏర్పర్చుకుని చక్కటి ప్రణాళికతో చదివితే విజయం దాసోహమవుతుందని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ చిన్నప్పయ్య పేర్కొన్నారు. మండలంలోని సోషల్ వెల్ఫేర్ పాఠశాలలో టెన్త్, ఇంటర్ విద్యార్థులకు శనివారం నిర్వహించిన వీడ్కోలు కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. విద్యార్థులు చదువుపైనే దృష్టి సారించి మంచి భవిష్యత్తును నిర్మించుకోవాలని సూచించారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.

కొత్తగూడెం మున్సిపల్ కమిషనర్‌కు సన్మానం

చుంచుపల్లి, ఫిబ్రవరి 24 : పంచాయతీ అధికారుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు శేషాంజన్‌స్వామి కొత్తగూడెం మున్సిపల్ కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టిన సందర్భంగా ఆ సంఘం ఆధ్వర్యంలో శనివారం కొత్తగూడెంలో కమిషనర్‌ను మర్యాద పూర్వకంగా కలిశారు. అనంతరం ఆయనకు పుష్పగుచ్ఛాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు. శాలువా కప్పి సన్మానించారు. ఎంపీవోలు గుంటి సత్యనారాయణ, మన్నె శ్రీనివాస్, కార్యదర్శి శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

తల్లిని గెంటేసిన కొడుకు, కోడలి అరెస్టు

చుంచుపల్లి, ఫిబ్రవరి 24 : కన్నతల్లిని పోషించకుండా ఇంటి నుంచి గెంటేసిన కొడుకు కోడలిని పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు పంపించిన ఘటన శనివారం చోటుచేసుకుంది. తన కొడుకు రవిశంకర్ తనను పోషించడం లేదంటూ మండలంలోని రాంనగర్‌కు చెందిన ఊట్ల వెంకటరమణమ్మ కొత్తగూడెంలోని సీనియర్ సిటిజన్ కోర్టులో ఫిర్యాదు చేసింది. అయితే ఆమె తన ఇంట్లో ఉండేందుకు 2022లో కోర్టు తీర్పు ఇచ్చింది. కానీ ఇప్పటి వరకు ఆమె కొడుకు, కోడలు ఆ ఇంట్లోకి ఆమెను రానివ్వకుండా వేధింపులకు గురి చేస్తున్నారు. దీంతో ఆమె ఇటీవల చుంచుపల్లి పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఈ మేరకు పోలీసులు కొడుకు, కోడలిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేశారు. అరెస్టు అనంతరం రిమాండ్ నిమిత్తం భద్రాచలం జైలుకు పంపారు.

తుమ్మలచెరువులో గుర్తుతెలియని మృతదేహం

అశ్వాపురం, ఫిబ్రవరి 24 : తుమ్మలచెరువులో శనివారం గుర్తుతెలియని మృతదేహం లభ్యమైంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. తుమ్మలచెరువులో తేలియాడుతున్న మృతదేహాన్ని గమనించి ఒడ్డుకు తీసి పోలీసులకు సమాచారం అందించారు. సీఐ రవీందర్ అక్కడికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మణుగూరు ప్రభుత్వాసుపత్రికి పంపారు. మృతిచెందిన వ్యక్తి ఎవరనేది సమాచారం తెలియరాలేదని, పోస్టుమార్టం అనంతరం గుర్తులను బట్టి కుటుంబసభ్యులు, బంధువులు వస్తే అప్పగిస్తామని తెలిపారు.

గుర్తుతెలియని మృతదేహం లభ్యం

పినపాక, ఫిబ్రవరి 24 : మండల పరిధిలోని పాతరెడ్డిపాలెం పంచాయతీ చింతల బయ్యారం గ్రామం వద్ద గోదావరిలో శనివారం గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం లభ్యమైంది. స్థానికులు పోలీసులకు సమాచారం అందించడంతో ఎస్సై వెంకటప్పయ్య ఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని బయటకు తీయించారు. పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు.

కేంద్రప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం

కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న రైతు సంఘం నాయకులు

జూలూరుపాడు/ కొత్తగూడెం అర్బన్/ ఇల్లెందు/ బూర్గంపహాడ్, ఫిబ్రవరి 24: సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఢిల్లీలో శాంతియుతంగా ఆందోళన చేస్తున్న రైతులపై కాల్పులు జరిపిన కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వాన్ని గద్దెదించాలని తెలంగాణ రైతు సంఘాల నాయకులు పిలుపునిచ్చారు. ఈ మేరకు రైతులపై కాల్పులకు నిరసనగా రైతు, కార్మిక సంఘాల ఆధ్వర్యంలో జూలూరుపాడు, కొత్తగూడెం, ఇల్లెందు, బూర్గంపహాడ్ మండలాల్లో శనివారం కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మలను దహనం చేశారు.

మణుగూరు సీఐకి సన్మానం

మణుగూరుటౌన్, ఫిబ్రవరి 24 : మణుగూరు సీఐ సతీష్‌కుమార్‌ను మున్నూరు కాపు సంఘం యూత్ సభ్యులు శనివారం మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. కార్యక్రమంలో పినపాక నియోజకవర్గ మున్నూరుకాపు యూత్ సభ్యులు నరేందర్ పటేల్, జక్కం రంజిత్, వెంకట్, అనిల్‌కుమార్ పాల్గొన్నారు.

అత్యధిక కేసులకు పరిష్కారం చూపండి

జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి భానుమతి

కొత్తగూడెం టౌన్, ఫిబ్రవరి 24: వచ్చే నెల 9న జరుగనున్న జాతీయ లోక్ అదాలత్‌ను విజయవంతం చేయాలని, అందులో అత్యధిక కేసుల పరిష్కారానికి కృషి చేయాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి భానుమతి సూచించారు. జిల్లా కోర్టు హాలులో పోలీసు అధికారులతో శనివారం జరిగిన సమీక్షలో ఆమె మాట్లాడారు. పెండింగ్ క్రిమినల్ కేసులు, ఈ పిటీ కేసుల వివరాలను ఠాణాల వారీగా అడిగి తెలుసుకున్నారు. పెండింగ్ కేసుల పరిష్కారానికి అందరూ సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి రామారావు, రెండో అదనపు జూనియర్ సివిల్ జడ్జి సాయిశ్రీ, మూడో అదనపు జూనియర్ సివిల్ జడ్జి శివనాయక్, పబ్లిక్ ప్రాసిక్యూటర్ విజయ్‌కుమార్, పీపీలు విశ్వశాంతి, లావణ్య తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి భానుమతి

ప్రీ లోక్ అదాలత్‌లో మాట్లాడుతున్న మెజిస్ట్రేట్ వెంకటేశ్వర్లు

మణుగూరు కోర్టులో ప్రీ లోక్ అదాలత్

మణుగూరుటౌన్, ఫిబ్రవరి 24 : మణుగూరు ఫస్ట్‌క్లాస్ జ్యూడీషియల్ కోర్టులో శనివారం ప్రీ లోక్ అదాలత్ కార్యక్రమం నిర్వహించారు. లోక్‌అదాలత్‌లో పరిష్కరించే కేసుల గురించి మెజిస్ట్రేట్ ఎం.వెంకటేశ్వర్లు కక్షిదారులకు వివరించారు. అడ్వకేట్లు చిర్రా రవికుమార్, సర్వేష్, వాసవీ, భాస్కర్, మూర్తి, వెంకట్ పాల్గొన్నారు.

జిల్లాలో నేడు ఉప ముఖ్యమంత్రి పర్యటన

రామవరంలో 10.5 మెగావాట్ల సోలార్ పవర్‌ప్లాంట్ ప్రారంభం

భద్రాద్రి కొత్తగూడెం, నమస్తే తెలంగాణ/ రామవరం, ఫిబ్రవరి 24 : ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క భద్రాద్రి జిల్లాలో ఆదివారం పర్యటించనున్నట్లు డీపీఆర్‌వో శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆదివారం మధ్యాహ్నం 3:45 గంటలకు రావవరం ప్రాంతంలో సింగరేణి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సోలార్ పవర్ సిస్టమ్‌ను ప్రారంభించనున్నట్లు చెప్పారు. తర్వాత టేకులపల్లి మండలంలో జరిగే ప్రైవేటు కార్యక్రమాల్లో పాల్గొంటారని చెప్పారు.

10.5 మెగావాట్ల సామర్థ్యంతో..

సింగరేణి కొత్తగూడెం ఏరియా పరిధిలోని రామవరం టూటౌన్ పోలీస్ స్టేషన్ ఎదురుగా 48 ఎకరాల్లో రూ.56.76 కోట్లతో నూతనంగా ఏర్పాటు చేసిన 10.5 మెగావాట్ల సామర్థ్యం కలిగిన సోలార్ పవర్ ప్లాంట్‌ను డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఆదివారం ప్రారంభించనున్నారు. ఈ కార్యక్రమానికి సింగరేణి సీఎండీ బలరాం, కలెక్టర్ ప్రియాంక, మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఎంపీలు, ఎమ్మెల్యేలు, సింగరేణి డైరెక్టర్లు, అధికారులు హాజరుకానున్నారు.

డైరెక్టర్, జీఎంలకు ఆహ్వానం లేదా?

ఆదివారం జరుగనున్న సోలార్ పవర్ ప్లాంట్‌ను ప్రారంభోత్సవంలో ఆ ప్లాంట్‌ను పర్యవేక్షిస్తున్న డైరెక్టర్ ఈఅండ్‌ఎం సత్యనారాయణరావు, ఏరియా జీఎం శాలెంరాజు పేర్లు లేవు. దీంతో ఆ కార్యక్రమంలో పాల్గొనేందుకు వీరికి లేనట్లుగా కార్మికులు, సంఘాల నాయకులు భావిస్తున్నారు.

గ్రాడ్యుయేట్ ఓటర్ల ముసాయిదా జాబితా విడుదల

భద్రాద్రి కొత్తగూడెం, ఫిబ్రవరి 24 (నమస్తే తెలంగాణ): వరంగల్, ఖమ్మం, నల్గొండ పట్టభద్రుల శాసన మండలి స్థానానికి జరగబోయే ఎన్నికల కోసం ఓటర్ల ముసాయిదా జాబితాను కలెక్టర్ ప్రియాంక శనివారం విడుదల చేశారు. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు దీనిని విడుదల చేసినట్లు చెప్పారు. జిల్లాలో మొత్తం 36,926 మంది పట్టభద్రులు ఓటు హక్కు నమోదు చేసుకున్నారని అన్నారు. అందులో పురుషులు 20,900 మంది, స్త్రీలు 16,026 మంది ఉన్నారని వివరించారు. జిల్లాలో 29 ప్రదేశాల్లో 55 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఓటర్లు ముసాయిదా జాబితాను పరిశీలించుకోవాలని, మార్చి 14లోగా అభ్యంతరాలను తెలియజేయాలని సూచించారు. అభ్యంతరాల పరిష్కారం అనంతరం ఏప్రిల్ 4న తుది జాబితాను ప్రకటిస్తామని అన్నారు.

విద్యుత్ సమస్యల పరిష్కారానికి కంట్రోల్ రూం: ఎస్ఈ

లక్ష్మీదేవిపల్లి, ఫిబ్రవరి 24: జిల్లాలోని వినియోగదారులకు ఎలాంటి కోతలు లేకుండా విద్యుత్ సరఫరా చేస్తున్నట్లు ఎన్‌పీడీసీఎల్ ఎస్ఈ రమేశ్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. రాబోయే వేసవి కాలం దృష్ట్యా విద్యుత్ సరఫరా, ఇతరత్రా సమస్యల పరిష్కారం కోసం విద్యుత్ శాఖ సర్కిల్ కార్యాలయంలో నిరంతరం అందుబాటులో ఉండేలా కంట్రోల్ రూమును ఏర్పాటు చేసినట్లు చెప్పారు. కంట్రోల్ రూమును 7901628365 నంబరులో సంప్రదించాలని సూచించారు.

అనుబోస్ ప్లేస్‌మెంట్లలో 50 మందికి ఉద్యోగాలు

పాల్వంచ, ఫిబ్రవరి 24: పాల్వంచ అనుబోస్ ఇంజినీరింగ్ కాలేజీలో చివరి సంవత్సరం చదువుతున్న 50 మంది విద్యార్థులకు క్యాంపస్ ప్లేస్‌మెంట్లు లభించాయి. హైదరాబాద్‌కు చెందిన డిజిటల్ ట్రస్టు టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్ అనే ప్రముఖ సాఫ్ట్‌వేర్ సంస్థ నిర్వహించిన క్యాంపస్ డ్రైవ్‌కు ఈ కళాశాల నుంచి దాదాపు 200 విద్యార్థులు హాజరయ్యారు. సంస్థ హెచ్‌ఆర్ శాంతి ప్రియదర్శి వివిధ రౌండ్లలో ఎంపికలు నిర్వహించగా దాదాపు 50 మంది విద్యార్థులు అర్హత సాధించారు. వీరిని కళాశాల సెక్రటరీ భరత్‌కృష్ణ ప్రత్యేకంగా అభినందించారు. డైరెక్టర్ అవని, ప్రిన్సిపాల్ రవికుమార్, వైస్ ప్రిన్సిపాల్ వెంకన్న, ప్లేస్‌మెంట్ ఆఫీసర్ ఇమ్మడి క్రాంతికుమార్, హెచ్‌వోడీలు పాల్గొన్నారు.

ఆర్‌సీహెచ్‌పీని పరిశీలించిన రైల్వే అధికారులు

ఆర్‌సీహెచ్‌పీని పరిశీలిస్తున్న అధికారులు

రామవరం, ఫిబ్రవరి 24: సింగరేణి కొత్తగూడెం ఏరియాలోని రుద్రంపూర్ కోల్ హ్యాండ్లింగ్ ప్లాంట్‌ను రైల్వే అధికారులు శనివారం సందర్శించారు. సౌత్ సెంట్రల్ రైల్వేస్ సీనియర్ డిప్యూటీ జనరల్ మేనేజర్ అండ్ చీఫ్ విజిలెన్స్ ఆఫీసర్ అరవింద్ మాల్ఖాడే, సీనియర్ డివిజనల్ ఇంజినీర్ దినకర్, ఏరియా ఆఫీసర్ మీనా కుమార్, ఇతర సీనియర్ రైల్వే అధికారులు వచ్చి పలు విభాగాలను పరిశీలించారు. ఆర్‌సీహెచ్‌పీ నుంచి బొగ్గు రవాణా గురించి అడిగి తెలుసుకున్నారు. రుద్రంపూర్ సైడింగ్ కూడా తనిఖీ చేశారు. ఏరియా జీఎం శాలెంరాజు, ఏరియా ఇంజినీర్ దుర్గాప్రసాద్, ఆర్‌సీహెచ్‌పీ ఇన్‌చార్జి కరీంముల్లా పాల్గొన్నారు.

నర్సరీలను పరిశీలించిన అదనపు కలెక్టర్

పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్ విద్యాచందన

ఇల్లెందు రూరల్, ఫిబ్రవరి 24: మండలంలోని సుభాష్‌నగర్, సుదిమళ్ల, బొజ్జాయిగూడెం గ్రామాల్లో ఉపాధి హామీ పథకం ద్వారా చేపట్టిన నర్సరీలను డీఆర్‌డీఏ పీడీ, అదనపు కలెక్టర్ విద్యాచందన శనివారం పరిశీలించారు. మొక్కలను సకాలంలో అందుబాటులోకి తీసుకురావాలని నిర్వాహకులతో చెప్పారు. ఉపాధి కూలీల రేటు పెంచాలన్నారు. ఎంపీడీవో ధన్‌సింగ్, ఎంపీవో చిరంజీవి, ఏపీవో శంకర్, కార్యదర్శులు రజినీకాంత్, అజహర్, రజియా పాల్గొన్నారు.

ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించాలి

మాట్లాడుతున్న ఎమ్మెల్యే జారే ఆదినారాయణ

అన్నపురెడ్డిపల్లి, ఫిబ్రవరి 24: స్థానిక బాలాజీ వేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు, భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి ఆలయంలో శివరాత్రి ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించాలని ఎమ్మెల్యే జారే ఆదినారాయణ అన్నారు. ఈ ఉత్సవాల నిర్వహణ కమిటీలు, అధికారులతో స్థానిక బాలాజీ వేంకటేశ్వరస్వామి ఆలయంలో శనివారం సమావేశమయ్యారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ... ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలన్నారు.

ఇసుక అక్రమ రవాణాకు అడ్డుకట్ట!

రాత్రిళ్లు గస్తీ కాస్తున్న రెవెన్యూ అధికారులు

సారపాక, ఫిబ్రవరి 24 : మండలవ్యాప్తంగా ఇసుక అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేసేందుకు తహసీల్దార్ ముజాహిద్ ప్రత్యేక చర్యలు చేపట్టారు. తహసీల్దార్ ఆదేశాల మేరకు రెవెన్యూ అధికారులు రాత్రిళ్లు అనధికార ర్యాంపుల వద్ద గస్తీ కాస్తున్నారు. మండలంలో సారపాక, తాళ్లగొమ్మూరు, ఇరవెండి, మోతేపట్టీనగర్, సోంపల్లి, బుడ్డగూడెం, రెడ్డిపాలెం గొమ్మూరు తదితర ప్రాంతాల్లో అనధికారికంగా నడుస్తున్న 11 ర్యాంపుల వద్ద రెవెన్యూ అధికారులు నిఘా పెట్టి రాత్రి, పగలు తేడాలేకుండా పర్యవేక్షణ చేపట్టారు. ర్యాంపులు ఉన్న ప్రాంతాల్లో అక్రమంగా ఇసుకను తరలించకుండా కందకాలను తీయించగా కొందరు ఇసుక అక్రమార్కులు వాటిని పూడ్చించి మరీ తోలకాలు చేస్తుండటంతో నిఘాపెట్టారు. క్రిమినల్ కేసులు పెట్టేందుకు అధికారులు సిద్ధమయ్యారు. గస్తీ కాస్తున్న అధికారుల్లో డీటీ రాంనరేశ్, ఆర్ఐలు ముత్తయ్య, నర్సింహారావు, రికార్డు అసిస్టెంట్ ఉన్నారు.

సారపాక బ్రిడ్జి వద్ద గస్తీ కాస్తున్న రెవెన్యూ అధికారులు, సిబ్బంది

పామాయిల్ గెలల తరలింపు అడ్డగింత

అశ్వారావుపేట, ఫిబ్రవరి 24: తెలంగాణ నుంచి ఆంధ్రప్రదేశ్‌లోని పామాయిల్ ప్రైవేట్ కంపెనీకి గెలల తరలింపును టీఎస్ ఆయిల్‌ఫెడ్ అధికారులు శనివారం అడ్డుకున్నారు. తెలంగాణ ప్రాంత గెలల నుంచి ఆయిల్ రికవరీ శాతం ఎక్కువగా ఉండటంతో ఓఈఆర్ పెంచుకునేందుకు ఆ కంపెనీ ఇలా అక్రమ రవాణాకు తెర లేపింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏలూరు జిల్లాకు చెందిన ప్రైవేట్ పామాయిల్ కంపెనీ గతంలో తెలంగాణ నుంచి గెలలను అక్రమంగా తరలించుకుపోయింది. దీంతో టీఎస్ ఆయిల్ ఫెడ్ దిగుబడులు తగ్గి నష్టాలొచ్చాయి. దీనిని అప్పటి ఆయిల్‌ఫెడ్ చైర్మన్ కంచర్ల రామకృష్ణారెడ్డి, సంస్థ అధికారులు అడ్డుకున్నారు. తాజాగా, అక్రమ రవాణాకు ఆ కంపెనీ తెర లేపింది. తెలంగాణ రైతులు కొందరు శనివారం ఆ కంపెనీకి పామాయిల్ గెలలను తరలిస్తున్నారన్న సమాచారంతో ఆయిల్‌ఫెడ్ డివిజనల్ ఆఫీసర్ ఆకుల బాలకృష్ణ అప్రమత్తమయ్యారు. దమ్మపేట మండలం అల్లిపల్లి గ్రామ సమీపంలోని రాష్ట్ర సరిహద్దు వద్ద గెలలతో వెళ్తున్న రైతులను అడ్డుకుని వెనక్కు పంపించారు.

గెలలు తరలిస్తున్న రైతును అడ్డుకుంటున్న అధికారులు

చదువు, క్రమశిక్షణతో భవిత బంగారం : ఎమ్మెల్యే జారే

అశ్వారావుపేట, ఫిబ్రవరి 24: బంగారం లాంటి భవిష్యత్తుకు చదువు-క్రమశిక్షణ అనేవి పునాదిగా నిలుస్తాయని ఎమ్మెల్యే జారే ఆదినారాయణ అన్నారు. మండలంలోని భీమునిగూడెం బాలికల గిరిజన ఆశ్రమ పాఠశాలలో శుక్రవారం పదోతరగతి విద్యార్థినులకు వీడ్కోలు కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ముందుగా, పాఠశాల ఆవరణలో ఎంపీటీసీ మెంబర్ కాసాని దుర్గ-మురళి ఏర్పాటు చేసిన మహాత్మాగాంధీ విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ.. మనల్ని వెనుకుండి నడిపించే తల్లిదండ్రులను ఎప్పటికీ విస్మరించొద్దని కోరారు. వారు కనిపించే ప్రత్యక్ష దైవాలతో సమానమని అన్నారు. తల్లిదండ్రులను పూజిస్తే.. దేవుడి ఆశీస్సులు ఉన్నట్లనన్నారు. అచ్యుతాపురం ఉన్నత పాఠశాలను సందర్శించారు. ఎంపీటీసీ మెంబర్ దుర్గ, మాజీ సర్పంచ్ తాటి భవాని తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ తాతా మధు పరామర్శ

రాజేశ్వరరావును పరామర్శిస్తున్న తాతా మధు

దమ్మపేట, ఫిబ్రవరి 24: బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు దొడ్డాకుల రాజేశ్వరరావు ఇటీవల శస్త్ర చేయించుకుని, మండలంలోని పట్వారిగూడెంలో ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్నారు. ఆయనను పార్టీ జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్సీ తాతా మధు శనివారం పరామర్శించారు. జడ్పీటీసీ సభ్యులు పైడి వెంకటేశ్వరరావు, దేవరపల్లి అజయ్‌కుమార్, నాయకులు దారా యుగంధర్, బుడే, రెడ్డిమళ్ల నాగయ్య, జిన్నా పాల్గొన్నారు.

వాహనాల నిర్వహణకు టెండర్ల ఆహ్వానం

మణుగూరుటౌన్, ఫిబ్రవరి 24 : సింగరేణి సంస్థ మణుగూరు ఏరియాలోని పీకేఓసీ గనిలో వాహనాల నిర్వహణ కోసం టెండర్లు ఆహ్వానిస్తున్నట్లు ఏరియా డీజీఎం(పర్సనల్) ఎస్.రమేశ్ తెలిపారు. శనివారం విలేకరులతో ఆయన మాట్లాడుతూ వాహనాల నిర్వహణకు నాన్ ఏసీ 4డబ్ల్యూడీ 1టన్ కేపాసిటీ, 4ప్లస్1 సిట్టింగ్ కెపాసిటీ, బీఎస్-4 పిక్‌అప్ వ్యాన్లు మూడు సంవత్సరాల కాల పరిమితితో నెలకు 2000 కిలోమీటర్లు రోజుకు 24గంటలు పని చేయుటకు ఆరు(6) వాహనాలకు టెండర్లు ఆహ్వానించడం జరుగుతుందన్నారు. దీనికి ఓసీ ప్రభావిత ప్రాంతాల వారికి మొదటి ప్రాధాన్యత, సింగరేణి మాజీ ఉద్యోగులు, మాజీ ఉద్యోగుల వారసులకు తరువాత ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందన్నారు. పూర్తి వివరాలకు సింగరేణి మైన్స్ వెబ్‌సైట్‌ను పరిశీలించవచ్చునని, దరఖాస్తుదారులు తగిన ధ్రువపత్రాలు, ఆధారాలతో జీఎం కార్యాలయంలోని పర్చేజ్ విభాగంలో సంప్రదించవచ్చునన్నారు.

రేగులగండిలో సింగరేణి వైద్యశిబిరం

మణుగూరుటౌన్, ఫిబ్రవరి 24 : సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా ఆస్పత్రి వైద్యవిభాగం, సింగరేణి సేవాసమితి సంయుక్త ఆధ్వర్యంలో మారుమూల ఆదివాసీ గిరిజన గ్రామం రేగులగండిలో శనివారం వైద్యశిబిరం నిర్వహించారు. సింగరేణి ఏరియా ఆస్పత్రి వైద్యుడు ఎస్.రవికుమార్ మాట్లాడుతూ గ్రామంలో బీపీ, షుగర్, సీజనల్ వ్యాధులతో బాధపడుతున్న 41మందికి ఉచితంగా మందులు పంపిణీ చేసినట్లు తెలిపారు. విషజ్వరాలు ప్రబలకుండా ఇంటాబయట పరిశుభ్రత పాటించాలని, వ్యక్తిగత శుభ్రతకు ప్రాముఖ్యత ఇవ్వాలని గ్రామస్తులకు సూచించారు. కార్యక్రమంలో ఆస్పత్రి సిబ్బంది కృష్ణవేణి, శ్రీకాంత్, సేవాసమితి కోఆర్డినేటర్ వెంకటమారేశ్వరరావు పాల్గొన్నారు.

'కరకట్ట నిర్మాణానికి కేసీఆర్ ప్రభుత్వమే రూ.39 కోట్లు కేటాయించింది'

భద్రాచలం, ఫిబ్రవరి 24: భద్రాచలం కరకట్ట నిర్మాణం కోసం కేసీఆర్ ప్రభుత్వమే రూ.39 కోట్లు కేటాయించిందని, కాంగ్రెస్ ప్రభుత్వం కరకట్ట పనులు ప్రారంభించింది అని గొప్పలు చెప్పుకోవడం ఏమిటని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు అరికెల్ల తిరుపతిరావు అన్నారు. శనివారం పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కేసీఆర్ ప్రభుత్వం నిధులు కేటాయించగా ఎలక్షన్ కోడ్ రావడంతో కరకట్ట నిర్మాణ పనులు నిలిపివేశారని, ప్రస్తుతం ఆ పనులనే ప్రారంభించిందన్నారు. బీఆర్ఎస్ నిధులు కేటాయించిందని ప్రజలు ఈ విషయం గుర్తించాలని విజ్ఞప్తి చేశారు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ Classifieds

మద్యం (ఆల్కహాల్) మాన్పించబడును
★త్రాగుడు (ఆల్కహాల్) & సిగరెట్, గుట్కా మానండి, మాన్పించండి. త్రాగేవారికి తెలియకుండా ఆయుర్వేద మందుతో మాన్పించవచ్చు. సైడ్ ఎఫెక్ట్స్ లేవు. కేంద్రీయ ఆయుర్వేద. ఫోన్: 9652899899.
NT-319957

ప్లాట్లు కొనబడును
★హయత్ నగర్, పెద్ద అంబర్‌పేట్, పసుమాముల, రామోజీ, కోహెడ, సాగర్ పంపు, గుంతపల్లి, బాటసింగారం, తూప్రాన్‌పేట్, మల్కాపురం, పోచంపల్లిలో ప్లాట్లు కొనబడును. J.సుధాకర్ గౌడ్: 9948172307, 9390846522.
NT-313886

WANTED
★హరేకృష్ణ హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్: 6K. Ph: 9640468899 / 9640258899.
NT-319443-All

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

దరఖాస్తుల ఆహ్వానం

కొత్తగూడెం టౌన్, ఫిబ్రవరి 24: కలెక్టర్ ఆదేశాన సారం జిల్లాలో ఖాళీగా ఉన్న 73 వివిధ రకాల ఒప్పంద, పొరుగు సేవల ప్రాతిపదిక పోస్టులకు గానుఆసక్తి ఉన్న అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి శిరీష శనివారం ఒక ప్రకనలో తెలిపారు. ఈ నెల 26 నుంచి 28 దరఖాస్తులను స్వీకరించనున్నట్లు చెప్పారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

అశ్వాపురం, ఫిబ్రవరి 24 : మండల విద్యుత్ ఉపకేంద్రం పరిధిలో ఆదివారం విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని ట్రాన్స్‌కో ఏఈ శ్రీనివాసరావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. మండల పరిధిలోని మొండికుంట, మల్లెలమడుగు, నెల్లిపాక, తుమ్మలచెరువు, వెంకటాపురం పరిధిలోని గ్రామాల్లో ఉదయం 9: 30 నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు సరఫరా నిలిపివేయనున్నట్లు పేర్కొన్నారు.

ఆశ్రమ పాఠశాలలో వైద్యశిబిరం

పినపాక, ఫిబ్రవరి 24 : మండలంలోని ఎల్చిరెడ్డిపల్లి గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలో శనివారం పినపాక వైద్యాధికారి దుర్గాభవాని వైద్యపరీక్షలు నిర్వహించారు. వేసవిలో వచ్చే వ్యాధులపట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. విద్యార్థినులకు ఓఆర్ఎస్, మందులు పంపిణీ చేశారు. పాఠశాల హెచ్ఎం సామ్రాజ్యం, హెచ్ఈవో వీరాస్వామి, హెల్త్ అసిస్టెంట్ వెంకట్, ఆశ కార్యకర్తలు, సిబ్బంది పాల్గొన్నారు.

పీఎఫ్ పాస్ పుస్తకాలు అందజేయాలి

మణుగూరుటౌన్, ఫిబ్రవరి 24 : సింగరేణి సంస్థ మణుగూరు ఏరియాలో వివిధ గనులు, డిపార్టుమెంట్లలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులకు, సెక్యూరిటీ గార్డులకు సంబంధించి సింగరేణి కాంట్రాక్టు కార్మికుల భవిష్యనిధి(సీఎం పీఎఫ్ పట్టు పైసలు) వివరాల పాసు పుస్తకాలను అందజేయాలని కోరుతూ ఐఎన్‌టీయూసీ అనుబంధ కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో శనివారం ఏరియా ఎస్వోటూ జీఎం వీసం కృష్ణయ్యకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో కాంట్రాక్టు కార్మికులు తాటి వెంకటేశ్వర్లు, తుపాక